అరెస్టులతో సమస్య పరిష్కారం కాదు : జగన్

- సిఐపి నేతల అక్రమ అరెస్టులను వ్యతిరేకించవలసిందిగా పీఠీ కృతజ్ఞతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐపి నేతల అరెస్టుతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావని సిఐపి అధినేత సిఐపి జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సిఐపి నేతలు సొరబ్ దాస్, అతుతోష్ రాంఠాల అరెస్టులను వ్యతిరేకిస్తూ సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. 'ప్రతిస్పందనాత్మక ప్రైలిని కంటే ముందుచూపుతో కూడిన విధానం ఎప్పుడూ మెరుగైన ఫలితాలను ఇస్తుంది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి లోపం ఉంది. దానిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ప్రక్రియపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. సొరబ్ దాస్, అతుతోష్ రాంఠాల అరెస్టుల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నాను.' అని జగన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ నేతల అరెస్టులను వ్యతిరేకించి నందుకు కాఙ్రెస్ జనతా పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ దీమ్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సొరబ్‌దాస్, అతుతోష్ రాంఠాల అక్రమ అరెస్టులను వ్యతిరేకించినందుకు జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతూ దీమ్ గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

వైసిపి అభ్యర్థులు వీరే...

- ఏడు కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలు, ఆరు నగర పంచాతీలకు ప్రకటన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 స్థానాల్లో సిఐపి తన అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో ఏడు కార్పొరేషన్లు, 14 మున్సిపాలిటీలు, ఆరు నగర పంచాయతీలు ఉన్నాయి. తొలివిడత విడుదల చేసిన జాబితాలో విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి కీలక స్థానాల్లో మేయర్ అభ్యర్థులను ప్రకటించలేదు.

కార్పొరేషన్లు

విజయనగరం	:	కోలగట్ల శ్రావణి
విశాఖపట్నం	:	వరుదు కళ్యాణి
ఏలూరు	:	గంటా మోహన్‌రావు
మచిలీపట్నం	:	లంకా శ్రీలత
ఒంగోలు	:	కుమ్మం ప్రసాద్
నెల్లూరు	:	ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి
కడప	:	బంది చిన్నపరెడ్డి

మున్సిపాలిటీలు

ఇచ్చాపురం	:	రాజ్యలక్ష్మి
పలాస	:	తలసు శ్రీవత్స
నర్సీపట్నం	:	చింతకాయల అనిత
యలమంచిలి	:	బి.తులసి
తుని	:	పిల్లి రామకుమారి
కొవ్వూరు	:	మన్ని వర్మ
రామచంద్రాపురం	:	వాగిశ్వరరావు
కొందపల్లి	:	నల్లమోతు తేజస్వి
తెనాలి	:	ఎం.శేషారావు
చీరాల	:	డాక్టర్ ఆసిర్ర వెల్లి
బద్వేల్	:	రాచూరి వెంకట సాయి కృష్ణ
ప్రొద్దుటూరు	:	పొద్దుటి నరసింహారెడ్డి
పులివెందుల	:	సైసిప్ ప్రమీలమ్మ
మదనపల్లి	:	బంత లలిత

నగర పంచాయతీ అభ్యర్థులు

ఏలేశ్వరం	:	బి అశా లత
ఉయ్యూరు	:	పైదిముక్కల దివ్య
గురజాల	:	పోల బీరా రెడ్డి
కనిగిరి	:	పులి శాంతి రెడ్డి
బుచ్చిరెడ్డిపాలెం	:	షేక్ షకీల జీగం
కమలాపురం	:	మార్తుల కవిత

క్రిమినల్ కేసుల వివరాలందించేలా పోలీసుల్ని ఆదేశించండి

- హైకోర్టులో సైసిప ఫిటిషన్ : నేడు విచారణ

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు వారిపై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను నిర్దిష్ట గడువులోగా అందించేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ హైకోర్టును సైసిప ఆశ్రయించింది. ఎలాంటి కేసులు లేనివారికి ఆ విషయాన్ని ధ్రువీకరణపత్రాలు అభిజాతక పత్రం జారీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయా లేదా అనే వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలన్నింటినీ అభ్యర్థులు స్వయంగా తెలుసుకోవడం కష్టమని సైసిప పేర్కొంది. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డును జతచేసి ఏదైనా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకుంటే, రాష్ట్రవ్యాప్తంగా వారిపై నమోదైన కేసుల వివరాలను సేకరించి అందించేలా ఆదేశించాలని కోరింది.

కేసు నమోదైన పోలీస్‌స్టేషన్ పేరు, క్రైమ్ నంబరు, నమోదైన సంవత్సరం, వర్తించే సెక్షన్లు, దర్యాప్తు ఏ దశలో ఉందనే వివరాలతో కూడిన ధ్రువీకరణ పత్రాన్ని రెండు రోజుల్లోగా లేదా కోర్టు నిర్ణయించే గడువులోగా అందించాలని పిటిషనర్ అభ్యర్థించింది. ఈ వ్యాజ్యాన్ని అత్యవసరంగా విచారించాలని సైసిప తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి గురువారం ఉదయం న్యాయమూర్తి జస్టిస్ వడ్డిలీయస నుజాత ముందు ప్రస్తావించారు. లంచ్‌మోషన్‌గా విచారించాలని కోరగా, శుక్రవారం విచారణ చేపడతామని న్యాయమూర్తి తెలిపారు.

దుత్తలూరులో గంజాయి సాగు కలకలం

ప్రజాశక్తి-దుత్తలూరు

నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం దుత్తలూరు గ్రామం అటవీ ప్రాంతంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా చేపట్టిన గంజాయి సాగు కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ప్రోస సహాయంతో గంజాయి తోటను గుర్తించి, అక్కడికి చేరుకుని పరిశీలించారు. తోలో ఉన్న ఇద్దరు కూలీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సాగు చేపట్టిన నిందితుల పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

కరువు కాటేస్తున్నా.. జాబితాలో అన్యాయం!

- 22 మండలాల్లో లోటు వర్షపాతం
- 12 మండలాలను కరువు జాబితాలో చోటు లేదు
- ప్రారంభమైన వలసలు

ప్రజాశక్తి – కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో కరువు కష్టాలతో రైతులు అల్లాడుతున్నా... ప్రభుత్వ కరువు జాబితాలో మాత్రం అందరికీ చోటు దక్కలేదు. కర్నూలు జిల్లాలోని 27 మండలాల్లో 22 మండలాలు లోటు వర్షపాతంతో సతమతమవుతుండగా, కేవలం 15 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడంపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మరో 12 మండలాలను జాబితా నుంచి మినహాయించడంతో ఆయా ప్రాంతాల రైతులకు కరువు పరిహారం, ఇతర ప్రభుత్వ సాయంపై అనిశ్చితి నెలకొంది. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ సాగు విస్తీర్ణంపై తీవ్ర ప్రభావం చూపింది. సాధారణ సాగుతో పోలిస్తే ఇప్పటికి 2.14 లక్షల ఎకరాల్లో సాగు తగ్గడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. క్షేత్రస్థాయి కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా మండలాల ఎంపిక ఎలా చేశారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లాలో అన్ని పంటలూ కలిపి సాధారణ సాగు విస్తీర్ణం 10,87,490 ఎకరాలు కాగా... ఈ ఏడాది 8,70,975 ఎకరాల్లో సాగు చేశారు. అంటే సాధారణ సాగులో పోలిస్తే దాదాపు 20 శాతం తక్కువగా నమోదైంది. సాగు చేసిన పంటల్లో 8,66,677 ఎకరాలు ఎండిపోయినట్లు అధికారులు అంచనా వేశారు. తొలకరి వర్షాలకు విత్తనాలు వేసిన రైతులకు ఆ తర్వాత చినుకు కరువైంది. దీంతో, పొలాల్లో చచ్చగా కనిపించాల్సిన పైర్లు ఎండకు వాడిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో మొక్కలు ఎదుగుదల లేక గిడుబారాయి. బావులు, బోర్లు అడుగంటుతుండటంతో సాగునీటి పరిస్థితి కూడా అందోళనకరంగా మారింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కర్నూలు జిల్లాలోని 12 మండలాలకు స్థానం దక్కలేదు. ఆదోని–2, గోనెగండ్ల, కోసిగి, కౌతాళం, మంత్రాలయం, నందవరం, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు, ఆస్పరి, దేవనకొండ, సి.బెళగల్, కల్లూరు మండలాలకు కరువు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించలేదు. ఎమ్మిగనూరు వ్యవసాయ డివిజన్‌లో డివిజన్‌లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రంగా ఉన్నాయి. ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం మండలాల్లో జూన్ నుంచి ఆగస్టు వరకు సాధారణంగా 320 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సి ఉండగా ఈ ఏడాది కేవలం 150 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో కొందరు రైతులు పశువులను విక్రయించుకుంటున్నారు. మరికొందరు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆ డివిజన్‌లో ఒక్క మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడంపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

కౌతాళం మండలంలో సాగునీరు అందక పరిపంట ఎండిపోవడంతో గొర్రెలకు మేతగా వదిలేశారు. అయినప్పటికీ కౌతాళం మండలాన్ని కరువు జాబితాలో చేర్చలేదు. నిర్వహ కరువుతో తల్లడిల్లే మండలాలు రైతుల కరువు మండలాల జాబితాలో లేకపోవడంతో రైతులు మిన్నుమిన్నుగా ఉన్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ఒక్క మండలానికి కూడా ఆ జాబితాలో చోటు దక్కలేదు. ఆ నియోజకవర్గాల్లో కరువు లేదా...



కర్నూలు జిల్లా చప్పగిరి మండలంలో ఎండిపోయిన పత్తిచేను

పచ్చని పైర్లలో సస్యశ్యామలం నష్ట కాలంలా ఉన్నాయా... పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలని జిల్లా రైతులు పెదవి విరుస్తున్నారు. ఆదోని నియోజకవర్గంలో ఆదోని-1, ఆదోని-2, ఆలూరు నియోజకవర్గంలో ఆస్పరి, దేవనకొండ, కోడుమూరు నియోజకవర్గంలో సి.బెళగల్, పాత్యాల నియోజకవర్గంలో కల్లూరు మండలాలు కరువు మండలాల జాబితాలో లేవంటే ఈ మండలాల్లో అసలు సుబిక్షంగా ఉన్నాయా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. 12 మండలాల్లో సాధారణ సాగు విస్తీర్ణం 5.46 లక్షల ఎకరాలు కాగా, ఐదు లక్షల ఎకరాల్లో సాగుచేశారు. 75 శాతం తెలుబంగారుమని నమ్ముకొని పత్తి సాగుచేసి, ఎకరాకు రూ.45 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. ఒకటి రెండు క్వింటాళ్లు కూడా దిగుబడి రాలేదని కన్నీరు పెడుతున్నారు. దీనికు జాల లేకపోవడంలో పెట్టుబడి మట్టిపాలైందని రైతులు లబోదిబోమంటున్నారు.

ప్రారంభమైన వలసలు : వ్యవసాయ కార్మికులు పనులు దొరకక ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టారు. సాధారణంగా దసరా పండగ తర్వాత ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు. అయితే, ఈ ఏడాది వర్షాలు లేని కారణంగా ముందే వలసలు ప్రారంభమయ్యాయి. పంటల బీమా పరిహారం ఇన్సూరెన్స్‌ను చెల్లించేందుకు అప్పులు చేసి మరీ ఇన్సూరెన్స్ చెల్లించారు. కరువు ప్రకటన వెలువడకపోవడంతో కాసు కట్టిన ఇన్సూరెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. దేవనకొండ మండలంలో ఉపాధి పనుల కోసం తెర్పేకల్, కుంకనూరు, అల్లాపురమ్మెన్, దేవనకొండ, పి. కోటకొండ, బేతపల్లి, చెర్లొలచెలమల, బంటుపల్లి, నల్లచెలమల తదితర గ్రామాల నుండి వందల సంఖ్యలో కుటుంబాలు వలస బాట పట్టాయి. వృద్ధులను ఇంటి దగ్గర పెట్టి కుటుంబాలకు కుటుంబాలు భవన నిర్మాణ పనులకు బెంగళూరు, హైదరాబాదు, తిరుపతి వంటి పట్టణాలకు, పత్తి తీత, మిరపకాయల తొలగింపు తదితర వ్యవసాయ పనులకు తెలంగాణ, గుంటూరు, కర్ణాటక ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. వలసల ప్రభావంతో పాఠశాలల్లో చదివే పిల్లలను సైతం వలసకు తీసుకొని వెళుతున్నారు. దీంతో చదువుకునే పిల్లల్లో సైతం విద్యా ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయి.

అన్ని మండలాలూ చేర్చాలి...



ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో వ్యవసాయమే లేని కర్నూలు అర్బన్ కరువు మండలంగా ఉండటమే అధికారుల ఎంత అశాస్త్రీయంగా, బాధ్యత రాహిత్యంగా ఉన్నారో అర్థమవుతోంది. అన్ని మండలాల్లోనూ కరువును పరిశీలించి, గ్రామాలను యూనిట్‌గా తీసుకుని కరువును నిర్ధారించాలి. ప్రభుత్వం మళ్లీ పునరాలోచించి అన్ని మండలాలనూ కరువు మండలాలుగా ప్రకటించాలి.

- డి.గోప్ దేవయ్య, సిఐపి జిల్లా కార్యదర్శి

అమరావతి రాజధాని కోసం మరో రూ.15 వేల కోట్ల అప్పు

- రుణ సంస్థలతో చర్చలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.15 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన ప్రపంచబ్యాంకు, ఎడిబీతో సంప్రదింపులు జరుగుతున్నాయి. అలాగే మరికొన్ని సంస్థలతోనూ చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. రాజధానిలో ఏఐసిఆర్‌డిఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్), అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎజిఐసిఎల్) అధ్వర్యంలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం, శాఖాధిపతుల టవర్లు, వరద నివారణ పనులు, ట్రంక్ మౌలిక సదుపాయాలు, ల్యాండ్-పూలింగ్ ప్యాకేజీ మౌలిక సదుపాయాలను సంబంధించి 102 పనులను రూ.52,362 కోట్లతో చేపట్టింది. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి), హడ్కో, నాబ్‌ఫిడ్ (ఎసిబిఐడిబి), నాబార్డ్ వంటి సంస్థల నుండి అప్పు రూపంలో తీసుకుంది. ఇవి కాకుండా రెండోదశ వరద నివారణ పనులు, సిగ్నేచర్, బకాసిక్ వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 1.6 బిలియన్ అమెరికన్ డాలర్ల అదనపు నిధుల కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకుతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. వీటికి సంబంధించిన చర్చలు దాదాపు కొలిక్కి వచ్చాయి. త్వరలోనే ఆమోదం లభించనుంది. అయితే కొత్తగా ఇచ్చే నిధులకు సంబంధించి నిర్వహణ పర్యవేక్షణ కోసం ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌ను నియమించాలని రుణ దాతలు కోరిన నేపథ్యంలో దాన్ని ఏర్పాటు చేసే అలోచనలో సిఆర్‌డిఏ ఉంది.

లలితా త్రిపురసుందరీ దేవిగా దుర్గమ్మ

- నేడు మూలనక్షత్రం సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు
- పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం



రూ. 75 లక్షల విలువైన స్వర్ణ కిరీటాన్ని ఇంద్రకు అందిస్తున్న దాత

ప్రజాశక్తి - ఎన్‌టిఆర్ జిల్లా ప్రతినిధి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఐదో రోజైన గురువారం దుర్గమ్మను లలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరించారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షలాది మంది యాత్రికులు తరలిరావడంతో దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పడుతుంది. శ్రీకాకుళానికి చెందిన కె.దుర్గా శ్రీనివాస్ రూ.75 లక్షల విలువైన 494 గ్రాముల నవరత్న ఖచిత స్వర్ణ కిరీటాన్ని బహూకరించారు. విజయవాడ మాజీఎంపి కొస్ప్రక్స్ ఎండి పంగులూరి శేషగిరిరావు, సునీత దంపతులు రూ.15.50 లక్షల విలువైన బంగారు, వెండి పూజాసామగ్రి బహూకరించారు. అప్పవరం దేవస్థానం ఇఒ చక్రధరరావు, శ్రీశైలం దేవస్థానం వైదిక్ రమేష్ నాయుడు, ఇఒ శ్రీనివాసరావు దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ దుర్గమ్మను దర్శించుకున్నారు. అలయ చైర్మన్ బొప్పా రాధాకృష్ణ, ఇఒ వి.కె.శీనా నాయక్ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. శుక్రవారం మూలా నక్షత్రం (శ్రీ సరస్వతీ దేవి అలంకారం) సందర్భంగా అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. సామాన్యులకు పెద్దపీట వేస్తూ వివిఐపి దర్శనాలను రద్దు చేసి, క్యూలైన్లన్నీ పూర్తిగా ఉచిత దర్శనాలుగా మార్చారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచే దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాయంత్రం 4.30 నుండి 5.30 గంటల మధ్య రాష్ట్ర ప్రభుత్వం తరపున దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. రద్దీ దృష్ట్యా ఇంద్రకీలాద్రిపై బహానాలను నిషేధించి, నగరంలో ట్రాఫిక్ ను మళ్లించారు. దాదాపు ఐదు వేల మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

హాస్టళ్లలో ఫిర్యాదులు నిర్లక్ష్యం చేయొద్దు

- మార్గదర్శకాలు విడుదల చేసిన వైద్య విద్య డైరెక్టర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల పరిధిలోని వైద్య విద్యార్థుల వసతి గృహాల్లో ర్యాగింగ్, లైంగిక వేధింపులు, బెదిరింపులు, హింస వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకూడదని వైద్య విద్య డైరెక్టర్ విష్ణువర్ధన్ అదేశించారు. వసతి గృహాల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలను గురువారం ఆయన జారీచేశారు. సాధారణ ఫిర్యాదులను ఏడు పనిదినాల్లో పరిష్కరించాలని, తీవ్రమైన ఫిర్యాదులను వెంటనే ప్రధాన వార్డెన్‌కు, అవసరమైన చర్యలపై వ్యవస్థలకు సమాచారం ఇవ్వాలని ఫిర్యాదులను ప్రైవేటుగా రాతే చేయకూడదని, ఫిర్యాదుల పెట్టెను వారానికి ఒకసారి తెరిచి పరిశీలించాలని అదేశించారు. ర్యాగింగ్, బెదిరింపులు, లైంగిక వేధింపులు, మద్యం, పొగాకు, మత్తు పదార్థాలు, ఆయుధాలు, జూదం, అసభ్కర ప్రవేశం, అక్రమ ధ్వంసం వంటి చర్యలను ఉండకూడదని పేర్కొన్నారు. వసతి గృహాల అదాయ, వ్యయాలకు పక్కాగా లెక్కలు నిర్వహించాలని, రూ.లక్ష దాటిన ఖర్చులకు మూడస్తు అనుమతి తీసుకోవాలని గురువారం పేర్కొన్నారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఈ మార్గదర్శకాలను అమలుచేయాలని ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, బోధనాసుపత్రుల సూపరింటెండెంటు లకు సూచించారు. వసతి గృహాలకు ఇప్పటికే కళాశాలలు నాగీగా నియంత్రణలు ఉన్నప్పటికీ, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో తాజాగా నామా మార్గదర్శకాలను రూపొందించినట్లు తెలిపారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు వసతి గృహాల్లో నిశ్శబ్ద పాటించాలని పేర్కొన్నారు. తాగునీటిలో బ్యాక్టీరియా పరీక్షలు నెలకోసారి, రసాయన పరీక్షలు ఆరు నెలలకోసారి నిర్వహించాలని తెలిపారు. సీలీ ట్యాంకులను మూడు నెలలకోసారి శుభ్రం చేయాలని, అగ్నిమాపక పరికరాలను మూడు నెలలకోసారి పరిశీలించాలని పేర్కొన్నారు. విద్యార్థుల వద్దశీతల గొవ్యతకు భంగం కలగకుండా నీహ కెమెరాలను ఏర్పాటుచేయాలని, వాటి దృశ్యాలను 30 రోజులపాటు భద్రపరచాలని వెల్లడించారు. భోజన నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలన్నిటినీ కచ్చితంగా అమలు చేయాలని అదేశించారు.

ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కరించండి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఎస్‌సి,ఎస్‌టి పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారు అర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు చేపట్టాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమల శాఖ అధికారులకు లేఖలు రాసినట్లు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కేటాయించిన పారిశ్రామిక ప్లాట్లు రద్దు చర్యలను వెంటనే నిలిపివేయాలని, సంబంధిత పారిశ్రామికవేత్తల వారసుల విని, పరిశ్రమల స్థాపనకు అవసర గదుపు ఇవ్వాలని కోరారు. ప్లాట్ల ధరల చెల్లింపు భారాన్ని తగ్గించేందుకు ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్లాట్లకు సంబంధించిన మొత్తాన్ని వాయిదా చెల్లించిన వారికి తక్షణమే సేల్ డీడ్‌లు జారీ చేయాలని పేర్కొన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు వీలుకలిగి, పరిశ్రమల స్థాపన వేగవంతమవుతుందని తెలిపారు. రాలోయే ప్రభుత్వ ఉత్తర్వుల్లో సేల్ డీడ్‌లు జారీ అంశాన్ని సృష్టంగా పొందుపరచాలని సూచించారు. బ్యాంకులతో సమన్వయం చేసుకుని రుణాల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని, పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

నామినేషన్ల గడువు ఆరు రోజులకు పెంచాలని పిటిషన్

ప్రజాశక్తి - అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల గడువు మాత్రమే ఇవ్వడాన్ని సవాలు చేస్తూ భారత రాజ్యాంగ పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్ల చట్ట నిబంధనల ప్రకారం నామినేషన్ల గడువును ఆరు రోజులకు పెంచేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని అదేశించాలని కోరారు. నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల వ్యవధి సరిపోదని పిటిషనర్ పేర్కొన్నారు. గత ఎన్నికల్లో నామినేషన్ల సమయంలో ఏదురైన ఇబ్బందులు తెలిసినప్పటికీ ఎన్నికల సంఘం మూడు రోజుల గడువునే నిర్ణయించడం సరికాదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన నో డ్యూస్ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రాలు తదితర పత్రాలను పొందేందుకు సమయం అవసరమని, ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని నామినేషన్ల గడువును పెంచాలని పిటిషన్‌లో కోరారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE CUM ADDL. CHIEF JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: MALKAJGIRI
O.S.No. 699 OF 2026

Between:
Jogi Gayathri, D/o. Late Jogi Mohan Rao, R/o. Hyderabad ...Plaintiffs
AND
1. The Tahsildar, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. The Tahsildar, Perdurthi Mandal, Visakhapatnam District.
3. All Concern ...Defendants
To,
ALL CONCERNED

That the above named Plaintiffs have filed the above said suit for Declaration of legal heirs of LATE JOGI MOHAN RAO AND LATE JOGI SARASWATHI, who died on 28.02.2026 and 01.09.2017 respectively and the said matter is posted on **18-11-2026**. If any person/s are having any claim or objection, then they may appear before the above said Hon'ble Court on **18-11-2026** at **10.30 A.M.** either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.

SUIT SCHEDULE PROPERTY No : 1
A Residential Flat No. G-1 bearing Municipal No.24-88/23/2/G-1, (PTIN NO. 12006E7743), in Ground Floor, **'SRI CHALAPATHI RESIDENCY'** with a built-up area 325.00 Sq. Feet, excluding common areas, together with undivided share of land 25.00 Sq. Yards or 20.90 Sq. Mtrs, (out of 300.00 Sq. Yards or 250.80 Sq. Mtrs) constructed on Plot No.22, In Survey No.58, Situated at Asandbagh, Malkajgiri, within the limits of GHMC Malkajgiri Circle and Mandal, Medchal-Malkajgiri District, erstwhile Malkajgiri Municipality and Mandal, Medchal-Malkajgiri Districtare bounded by : **North**: Set Back, **South** : Flat No. G -3, **East** : Parking Space, **West**: Set Back

SUIT SCHEDULE PROPERTY NO : 2
A Residential Flat bearing No. 101 in First Floor with a plinth area 585 Sft (including common areas) and 80 Sft Car Parking in Stilt Floor of "SAI PRIYA ENCLAVE bearing Plot No. 116, an undivided and unspecified share of 40.444 Sq yds or 33.816 sq.mts out of 404.44 sq.yds. together with Slab Level. The Layout approved by VUDA vide L.P.No.16/2001, situated in Ratnagirinagar, Covered by S.No. 144/6 of Chinamushidiwada village within the limits of Greater Visakhapatnam Municipal Corporation are bounded by : **North** : Plot Nos. 109 & 110, **South** : 80' Feet Road, **East** : Plot No. 115, **West**: Plot No. 117.

(BY ORDER OF THE HON'BLE COURT)
A. GANGADHAR,
R. NISHANTH, ADVOCATES,
HYDERABAD.

DCB BANK

డిసిబి బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ & రిజిస్టర్డ్ కార్యాలయం: బిట్ అంతస్తు, ఆదర్ ఎ, సెసర్పులా కమర్షియల్ కాంప్లెక్స్, సాకీనాక జంక్షన్, జేవీఎల్ ఆర్ రోడ్, జోగేశ్వరి (తూర్పు), ముంబై - 400 013, మహారాష్ట్ర.
సిఐన్/రిజిస్ట్రేషన్ అథేర్: 29-97-23, తదుపరి కాల్లాల మండలం, సెలూరు రోడ్, చెలమపూర్ - 520002

బహిరంగ వేలంప్రకటన

డివిసిసి నెం: Mum/DCB/10062174/OCT/28 తేదీ: 14.10.2026

ఈ
1. శ్రీ. పెమిడి వెంకట లక్ష్మణరావు చిరునామా, S No 99/1g, D No 6-99, రెవెన్యూ వార్డ్-3 రేవింధ్ర నగర్, దిడగలిది విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ 530040.
2. శ్రీమతి పెమిడి వెంకట సంతోషి సాయి ప్రసన్న, S No 99/1g, D No 6-88, రెవెన్యూ వార్డ్-3 రేవింధ్ర నగర్, దిడగలిది విశాఖపట్నం ఆంధ్ర ప్రదేశ్ 530040

మెమోలు నోట్లకి రద్దు, 2002 కింద స్వారీరం చేసుకున్న ధృవపరిచిన ఆస్తి లోపల ఉన్న దర ఆస్తులుఫిమ్మెంబర్‌లీన తక్షణమే తొలంధరలలిన నోటీసు.

REF: రుణ ఖాతా నెం: DRBLV00002148

ప్రియమైన బరిసిదులకి,
1. విశాఖపట్నం, సెగాపు సి.ఇ.ఎం. కొర్పొ పరం సెమిమెంటు అర్థరీతో యిమిటెడ్ సహాయంతో, సంస్థ చట్టం, 2002 నిబంధనల ప్రకారం, సి.ఆర్.ఎం.ఎల్.ఎం.ఎ.ఎం **18/8/2026** రాష్ట్ర, ఆధారం కాని 'విశాఖపట్నం, దుగవరి ప్రాంతం, సర్వే నెం.99/1g పరిధిలోని యిమిట్ పరం ప్రాంతంలోని పాత మిలిటరీ క్యాంటీన్ యొక్క యొక్క యొక్క ఫ్రీహోల్డ్ ఆస్తి, పరిధి నెం.6-99, మున్సిపల్ కార్పొరేషన్ నెం. 1110048 గల